క్లుప్తంగా

స్టడీ మెటీరియల్ పంపిణీ



విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న నాయకుడు మహిపాల్

శంకర్‌పల్లి: మండలంలోని కొండకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కష్టపడి చదివి, జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. దాతను హెచ్‌ఎం జీవనజ్యోతి ప్రత్యేకంగా అభినందించారు.

బస్సు సౌకర్యం కల్పించాలని వినతి



డీఎంకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కొందుర్గు: మండలంలోని తంగెళ్లపల్లి, విశ్వనాథ్‌పూర్, చెర్కుపల్లి, గంగన్నగూడ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ నాయకులు గురువారం షాద్‌నగర్ డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది కురిసిన వర్షాలకు బస్సుల రాకపోకలు నిలిపివేయడంతో ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి, రవి, ప్రకాశ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానం పొందిన ఉపాధ్యాయులు

షాద్‌నగర్: పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో ఉన్న కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, మెమొంటోలు అందజేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

నందిగామ: నందిగామ నుంచి నర్సప్పగూడకు వెళ్లే రహదారిలో ఉన్న బ్రిడ్జిపై నుంచి వరద నీరు వెళ్తే.. రాకపోకలు నిలిచిపోతున్నాయని, దీంతో ఆయా గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారనే విషయమై సాక్షిలో ప్రచురితమైన వరుస కథనాలపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి హెచ్‌ఎండీఏ నిధులు రూ.70 లక్షల ను మంజూరు చేయించారు. ఈ మేరకు ప్రొసీడింగ్(నం.250810/హెచ్‌ఎండీఏ) జారీ చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు గురువారం ఎమ్మెల్యే వెల్లడించారు.

నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించాలి

మొయినాబాద్‌రూరల్: వినాయక నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సీఐ పవన్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతిష్ఠించిన గణనాథులను భక్తులు ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జనాలు చేయాలని సూచించారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి శోభాయాత్రలు నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా డీజేలు పెడితే కఠిన చర్యలు తప్పవన్నారు.

పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి



షూస్, గ్లౌస్‌లు అందిస్తున్న నాయకులు

చేవెళ్ల: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మండల బీఆర్‌ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని ఆలూరులో పనిచేసే జీపీ కార్మికులకు గురువారం ఆయన తన సొంత డబ్బులతో షూస్, మాస్కులు, గ్లౌస్‌లను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ఉన్నారు.



కొందుర్గు: రావిర్యాలలో..



చేవెళ్ల: వినాయక నిమజ్జనోత్సవంలో పాల్గొన్న భక్తులు

జైజై గణేశా..

వినాయక నవరాత్రి ఉత్సవాలు షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. 9వ రోజు గురువారం బొజ్జగణపయ్యకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పిండివంటలు, ఉండ్రాళ్లు స్వామివారికి నైవేద్యంగా సమర్పించి జయములివ్వు గణేశా అంటూ వేడుకున్నారు. మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. పలు గ్రామాల్లో వినాయకుడిని నిమజ్జనానికి తరలించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డూ వేలం పాటలు హోరాహోరీగా కొనసాగాయి.



షాద్‌నగర్: వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి



మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్‌లో..



షాద్‌నగర్‌రూరల్: గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న ఇరిగేషన్ అధికారులు



కొత్తూరు: గణనాథుడిని దర్శించుకున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, నాయకులు



చేవెళ్ల: గుండాలలో లడ్డూ దక్కించుకున్న భక్తులు అంతిరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి



షాద్‌నగర్‌రూరల్: గణనాథుడి పూజలో పాల్గొన్న ఎంపీడీఓ బన్సీలాల్, కార్యదర్శి తేజస్విని



షాబాద్: మల్లారెడ్డిగూడలో లడ్డూ దక్కించుకున్న గోవర్ధన్‌రెడ్డి



షాబాద్: గణనాథుడిని దర్శించుకున్న జెడ్పీటీసీ మాజీ సభ్యుడు అవినాశ్‌రెడ్డి



శంకర్‌పల్లి: ప్రొద్దుటూరులో గణనాథుడి లడ్డూ దక్కించుకున్న గండిచెర్ల గోవర్ధన్‌రెడ్డి



కేశంపేట: సంగెంలో లడ్డూ దక్కించుకున్న భక్తుడు లక్ష్మారెడ్డి

ఆస్తులపై విచారణకు సిద్ధం

- మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్: తాను పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేశానని, ఎవరి వద్ద ఒక్క రూపాయి కూడా లంచం తీసుకోలేదని, అక్రమంగా ఆస్తులు సంపాదించలేదని, తమ ఆస్తులపై ఏ విచారణకైనా సిద్ధమని మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తాను పటేల్, పట్వారి స్థాయి నుంచి ఎమ్మెల్యే వరకు పనిచేసి ప్రజాసేవ చేశానన్నారు. తాను ఏనాడు ఎవరి వద్ద నుంచి పైసా లంచం తీసుకోలేదన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని స్పష్టం చేశారు. తాను ఎవరి వద్ద అయిన లంచం తీసుకున్నట్లు ఎమ్మెల్యే వద్ద ఆధారాలు ఉంటే నిరూపించాలన్నారు. తాము అక్రమ ఆస్తులు సంపాదించామని, కమిషన్లు తీసుకున్నామని ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తమపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తనకు వారసత్వంగా వచ్చిన భూమిని రాజకీయాల్లోకి వచ్చాక అమ్ముకున్నట్లు తెలిపారు. తాను ఎమ్మెల్యే కాకముందే తన



మాట్లాడుతున్న అంజయ్యయాదవ్

కుమారులకు హైదారబాద్‌లో ఇళ్లు, కార్లు ఉన్నాయన్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా తాను రాజకీయాలు, పార్టీల పరంగానే స్పందించామే తప్పా వ్యక్తిగతంగా ఎవరిపై విమర్శలు చేయలేదన్నారు. అదేవిధంగా తన కుమారులు అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలు చేయడం కాదని, సాక్ష్యాలతో నిరూపించాలన్నారు. సమావేశంలో నాయకులు నట్‌రాజ్, ఈట గణేశ్, శ్రీధర్ రెడ్డి, మెండె కృష్ణ, మురళీధర్‌రెడ్డి, పద్మారెడ్డి, లక్ష్మణ్ నాయక్, హఫీజ్, రాజారామేశ్వర్‌రెడ్డి, గోవింద్‌అశోక్, రెడ్డి నర్సింలు, ప్రేమ్‌కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

గెజిటెడ్ హెచ్‌ఎంల సంఘం మండల అధ్యక్షుడిగా శ్రీనివాసులు

మొయినాబాద్: గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం మండల అధ్యక్షుడిగా కేతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసులు ఎన్నికయ్యారు. గురువారం మొయినాబాద్‌లో ఆ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా తోలుకట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో మండల విద్యాధికారి మల్లయ్య, గెజిటెడ్ హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ఇబ్రహీంపల్లి రోడ్డు అభివృద్ధికి కృషి

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి

చేవెళ్ల: మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపల్లి రోడ్డును అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్పల్లి కృష్ణారెడ్డి అన్నారు. ఇబ్రహీంపల్లిలో గురువారం రాత్రి వినాయకుడి పూజల్లో పాల్గొన్న ఆయనను గ్రామస్తులు రోడ్డు అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోయినా ఇబ్రహీంపల్లి సమీపంలో విల్లాలు నిర్మిస్తున్న అర్గానో సంస్థ సహకారంతో త్వరలోనే రోడ్డును రీబీటీగా వేయిస్తానని హామీనిచ్చారు. ఈ మేరకు గ్రామ నాయకులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు ఎస్.జంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, దశరథ్, దర్శన్‌రెడ్డి, సాయిరెడ్డి, నర్సింలు, క్రిష్టారెడ్డి తదితరులు ఉన్నారు.

పాఠశాల భవనాన్ని కూల్చివేయాలని ఆందోళన

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామ పంచాయతీ సమీపంలో ఉన్న పురాతన ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరిందని, దీనిని కూల్చివేసి తిరిగి నూతన భవనానికి అనుమతులు ఇవ్వాలని గ్రామస్తులు కోరారు. గురువారం గ్రామంలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థకు చేరిందని, దీనిని నేలమట్టం చేయా లని అధికారులకు పలుమార్లు వినతిపత్రం ద్వారా తెలిపినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో రాత్రి పూట కూరగాయల మార్కెట్‌కు వెళ్లే రైతులు వర్షం వచ్చినప్పుడు ఈ భవనంలోకి వెళ్తుంటారని.. ఎన్నోసార్లు వర్షానికి పెచ్చులు ఊడిపడి ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న ఈ



పాఠశాల భవనాన్ని కూల్చివేయాలని ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

భవనాన్ని కూల్చివేయాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొందుర్గు: గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం మండలంలోని టేకులపల్లి, ఉత్తరాసిపల్లి, గంగన్నగూడ, తంగెళ్లపల్లి గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామాల్లో నూతనంగా నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రవాణా సౌకర్యం మెరుగుపడితే ఈ ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిధంగా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఈ ప్రాంతం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని గుర్తుచేశారు.

గురుకుల పాఠశాలకు ఫ్యాన్‌ల బహూకరణ

కొందుర్గు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రూ.4 లక్షల విలువైన ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని మంచి భవిష్యత్ పొందాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి,నాయకులు పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, వజ్రమ్మ,రామయ్యగౌడ్, సత్యనారాయణరెడ్డి,కృష్ణ, నరేందర్, రవీందర్, మల్లేశ్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, మంగులాల్‌నాయక్,చంద్రశేఖర్,కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతా

నందిగామ: తాను చదువుకున్న పాఠశాలను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని,



గురుకుల పాఠశాలకు ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

అందుకు పూర్వ విద్యార్థులతో పాటు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల కేంద్రమైన నందిగామలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ అధ్యక్షతన పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ.. విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని, ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. పాఠశాలలను బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. భవిష్యత్తులో పాఠశాలను అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలగా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. పాఠశాల అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక కమిటీని పార్టీలకతీతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింహాయాదవ్, నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

- ఎంఈఓ అంగూర్‌నాయక్

కొత్తూరు: విధి నిర్వహణలో అందించిన ఉత్తమ సేవలతోనే ఉద్యోగులకు మంచి గుర్తింపు వస్తుందని ఎంఈఓ అంగూర్‌నాయక్ అన్నారు. మండలంలోని పెంజర్లలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు లక్ష్మికి గురువారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులతో కలిసి ఎంఈఓ లక్ష్మి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవమైనదన్నారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేసి గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఆమె శేష జీవితం



ఉపాధ్యాయురాలు లక్ష్మి దంపతులను సన్మానిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘుపతిరెడ్డి, కృష్ణ, దామోదర్‌రెడ్డి, రఘుపాల్, ప్రిన్స్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గిస్తూ కేంద్రం విప్లవాత్మక నిర్ణయం

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య

షాద్‌నగర్: కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబ్‌లు తగ్గిస్తూ విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో పలు దుకాణాలకు నాయకులు వెళ్లి జీఎస్టీ గురించి వ్యాపారులతో చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జీఎస్టీ స్లాబ్‌లను మారుస్తూ తీసుకొచ్చిన సంస్కరణలను ప్రజలందరూ స్వాగతిస్తున్నారన్నారు. ఫలితంగా నిత్యావసర సరుకులు, విద్యా, ఆరోగ్య రంగం, వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించిన పన్నులు గణనీయంగా తగ్గుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పేదలకు వరంగా, అభివృద్ధి కారకంగా ఉంటుందన్నారు. సమాజంలోని వివిధ వర్గాల వారికి, ప్రత్యేకించి రైతుల నుంచి వ్యాపారుల వరకు ఎంతో



వ్యాపారస్తులతో మాట్లాడుతున్న నేతలు

ప్రయోజనం కలుగుతుందన్నారు. ఫలితంగా ప్రతీ భారతీయ పౌరుడి జీవన ప్రమాణాలు ఎంతో మెరుగుపడే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా పెట్టుబడులు వృద్ధి చెందుతాయని, దీంతో ఆర్థిక వ్యవస్థ మరింత విస్తరిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్‌కుమార్, కక్కునూరి వెంకటేశ్ గుప్తా, మల్చలం మురళీ, విజయ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలతో సతమతం

- విజయనగర్ కాలనీలో అధ్వానంగా అంతర్గత రోడ్లు
- ఇళ్ల ఎదుట పారుతున్న మురుగునీరు
- ఇబ్బంది పడుతున్న స్థానికులు
- పట్టించుకోని అధికారులు

మొయినాబాద్: మున్సిపాలిటీలోని విజయనగర్ కాలనీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. రోడ్లపై పారుతున్న మురుగునీరు.. గుంతలమయమైన అంతర్గత రోడ్లు.. వీధికుక్కల స్వైర విహారంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన మున్సిపల్ అధికారులు అటువైపు కన్నెత్తి చూడటంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రోడ్లపై గుంతలు.. తప్పని తిప్పలు

మున్సిపాలిటీలో ఉన్న విజయనగర్ కాలనీలో అంతర్గత రోడ్లు పూర్తిగా అధ్వానంగా మారాయి. వర్షాలకు రోడ్లు కోతకు గురై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గుంతల రోడ్లపై వాహనాలు వెళ్లాలన్నా.. నడుచుకుంటూ వెళ్లాలన్నా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో ఇళ్లలోని మురుగునీరు సైతం రోడ్లపైనే పారుతోంది. దీంతో దుర్వాసన, ఈగలు, దోమలు చేసి రోగాలు వస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు సరిగా లేక



అధ్వానంగా అంతర్గత రోడ్లు

రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

వీధికుక్కలతో బెంబేలు

విజయనగర్ కాలనీలో వీధికుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. పగలు, రాత్రి తేడా లేకుండా గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. చిన్నపిల్లలు, మహిళలు ఇళ్ల నుంచి భయటకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఒంటరిగా వెళ్లేవారిపై కుక్కలు దాడి చేస్తున్నాయి. ఇప్పటికే కాలనీలో చాలా మందిపై



కాలనీలో వీధికుక్కల స్వైర విహారం

కుక్కలు దాడిచేసి కరిచాయని కాలనీవాసులు చెబుతున్నారు.

కాలనీలో అన్ని సమస్యలే



విజయనగర్ కాలనీలో రోడ్లు సరిగాలేవు. అన్ని మట్టి రోడ్లే కావడంతో గుంతలు ఏర్పడి వర్షాలకు చిత్తడిగా మారుతున్నాయి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేక మురుగు నీరు రోడ్లపైనే పారుతోంది. వీధి దీపాలు సరిగా లేవు. ఈ సమస్యలన్నీ పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదు.

అరవింద్ రజక, విజయనగర్‌కాలనీ, మొయినాబాద్

ప్రతిపాదనలు పంపాం



మున్సిపల్ పరిధిలో గతంలో చేసిన అక్రమ వెంచర్లలో చాలా కాలనీలు ఏర్పడ్డాయి. వాటిల్లో రోడ్లు, డ్రైనేజీలు సరిగా లేవు. విజయనగర్ కాలనీ కూడా అక్రమ వెంచరే. రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే పనులు చేయిస్తాం.

ఖాజామొయిజుద్దీన్, మున్సిపల్ కమిషనర్